


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 29 సెప్టెంబర్ 2024 9 పేజీలు


# విజిలెన్స్ దాడుల మతలబు ఏమిటి..?

- సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయంలో మరోసారి విజిలెన్స్ దాడులు
- రెండు రోజుల వ్యవధిలోని రెండుసార్లు దాడులు నిర్వహించిన అధికారులు
- మీడియాకు అనుమతి లేదు, గోప్యత పాటిస్తున్న అధికారులు





**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయంలో సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారుల విజిలెన్స్ దాడుల అంశం చర్చనీయాంశం అవుతోంది. రెండు రోజుల వ్యవధిలోనే రెండుసార్లు ఆర్డివో కార్యాలయం పై దాడులు నిర్వహించిన అధికారులు పలు రికార్డులను తనిఖీ చేసినట్లు తెలుస్తోంది. గత గురువారం సివిల్ సప్లై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ శశిధర్ రాజు నేతృత్వంలో ఆర్డిఓ కార్యాలయం పై అధికారులు దాడులు నిర్వహించి రికార్డులు పరిశీలించారు. తాజాగా శుక్రవారం మరోసారి ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్న అధికారులు ఐదు గంటల పాటు తనిఖీలు చేశారు. అయితే తనిఖీల విషయంలో అత్యంత గోప్యత పాటిస్తున్న అధికారులు వివరాలు ఏవి బయటకు పోక్కనివ్వడం లేదు. దీంతో విజిలెన్స్ దాడుల వెనుక మతలబు ఏమిటన్న చర్చ సిరిసిల్ల పట్టణంలో నడుస్తోంది. (వివరాలు 2లో)

# సూర్య కథనానికి స్పందించిన కలెక్టర్

- అప్పారావు పేట ఇన్చార్జి కార్యదర్శి సస్పెండ్
- అక్రమ పర్మిషన్ల పై కలెక్టర్ ఆగ్రహం

సూర్య ఎఫెక్ట్

**సూర్య కొడిమ్యాల**

నిబంధనలు తుంగలో తొక్కి అక్రమంగా అనుమతులు ఇచ్చిన కార్యదర్శి పైన వేటు పడింది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని అప్పారావు పేట గ్రామ పంచాయతి ఇన్చార్జి కార్యదర్శి వెంకటేశ్వర్లు ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. (వివరాలు 2లో)

# ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డిస్ట్రిక్ రిజిస్ట్రేషన్ అథారిటీ (డీఆర్ఏ) ఆధ్వర్యంలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ పై కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు నరేశ్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ఏ చైర్ పర్సన్ గా ఉన్న కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని ప్రతి ఆసుపత్రిలో రిసెప్షన్ సెంటర్ వద్ద వైద్య సేవల వివరాలు, చార్జీలు, వైద్యుల వివరాలతో కూడిన నోటీసు బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య మహిళ పథకం గురించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కనీస సౌకర్యాలు, అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని.. (మిగతా 2లో)

మల్లపురాణీ కుంట ఎఫ్.టీ.ఎల్, బఫర్ జోన్‌లో

# ఇండ్ల నిర్మాణాలు నిజమేనా..!

-ఇదే నిజమైతే ఆ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులు ఎవరు?

-పైసా పైసా కూడగట్టుకొని ఇండ్లు నిర్మించుకున్న బాధితులకు దిక్కెవరు...





**సూర్య గోదావరిఖని**

రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రా తరహా చర్యలకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కుంటల పరిరక్షణకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న కుంటలకు పూర్తి ట్యాంక్ స్థాయి(ఎఫ్.టీ.ఎల్) ను, 30 మీటర్ల పరిధిలో బఫర్ జోన్ లను సాటిలైట్ ద్వారా అధికారులు మార్కింగ్ చేసే పనిలో ఉన్నారు. ఎఫ్.టీ.ఎల్ సరిహద్దు మార్కింగ్ చేపట్టడం ద్వారా ఆక్రమణలను నిరోధించడం, చిత్తడి నేలలను రక్షించడం, వరదల ప్రమాదాన్ని తగ్గించడం జరుగుతుంది. కానీ కొంతమంది రియల్ ఎస్టేట్ డెవలపర్‌లు ఎఫ్.టీ.ఎల్ పరిధిలో తాము లేమని బుకాయిస్తున్నప్పటికీ, 30 మీటర్ల వరకు బఫర్ జోన్ ఉంటుందనే విషయాన్ని మర్చిపోతున్నారు. అసలు విషయానికి వస్తే రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 5వ డివిజన్ మల్కాపూర్ శివారులో ని మల్లపురాణి కుంట కు సంబంధించిన ఎఫ్.టీ.ఎల్ లో కొంత భాగం, బఫర్ జోన్ దాదాపుగా (మిగతా 2లో)

# విజిలెన్స్ దాడుల మతలబు ఏమిటి?

(మొదటి పేజీ తరువాయి)

## -రేషన్ డీలర్లను నియామక ప్రక్రియ పై అనుమానం?

ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా చేపట్టిన రేషన్ డీలర్ల నియామక ప్రక్రియ వివాదాస్పదమైంది. రేషన్ డీలర్ షిప్ లను అధికార పార్టీ నాయకులు అడ్డగోలుగా అమ్ముకున్నారంటూ పెద్ద ఎత్తున దుమారం చేలరేగింది. గతంలో రేషన్ షాప్లు నిర్వహించిన వారు తమకు అన్యాయం జరిగిందని ఒకవైపు ఆందోళన చేస్తుంటే, కొత్తగా రేషన్ షాప్ ల కోసం అప్లై చేసుకున్న వారు సైతం అవకతవకలు జరిగాయని ఆరోపించారు. రాత పరీక్ష నిర్వహించి ఫలితాలు చెప్పకుండానే ఇంటర్వ్యూల పేరుతో అభ్యర్థులను పిలవడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం అయింది. మరోవైపు రేషన్ షాపులను దక్కించుకున్న వారికి రాత్రిపూట ప్రొసీడింగ్స్



అందిస్తున్న వీడియోలు కూడా వైరల్ అయ్యాయి. ఈ విషయంపై సిరిసిల్ల ఎమ్మెల్యే,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం స్పందించారు. రేషన్ షాపులను నిబంధనలకు విరుద్ధంగా అమ్ముకున్నారంటూ ఆరోపించారు. కాగా రేషన్ షాపుల నియామకంలో జరిగిన అవకతవకలపై నిగ్గు తేల్చేందుకే విజిలెన్స్ అధికారులు ఆర్డీఓ కార్యాలయంలో దాడులు నిర్వహించి రికార్డులు పరిశీలించారని వాదన వినిపిస్తోంది. అయితే నియామక ప్రక్రియ పూర్తయి షాపులు కేటాయించిన తర్వాత కూడా విజిలెన్స్ తనిఖీలు ఎందుకన్నా ప్రశ్న ఇక్కడ తలెత్తుతోంది.

## - ఆర్డీవో కార్యాలయ అధికారులపై మరేమన్నా ఫిర్యాదులా?

ఆర్డీవో కార్యాలయంలో ఎన్ఫోర్స్మెంట్ అధికారుల తనిఖీలపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కేవలం రేషన్ డీలర్ల ప్రక్రియ లో అవకతవకలపై మాత్రమే విచారణా, లేక ఆర్డీవో కార్యాలయ అధికారులపై మరేమైనా ఫిర్యాదులు అందాయా? అన్నది అందరినీ తొలిచేస్తున్న ప్రశ్న .తనిఖీలు చేసిన అధికారుల సైతం మీడియాకు వివరాలు చెప్పకపోగా అత్యంత గోప్యత పాటిస్తుండడంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయి. రెండుసార్లు దాడులు నిర్వహించి తనిఖీలు చేసినప్పటికీ ఆర్డీఓ కార్యాలయ వర్గాలు కానీ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కానీ వివరాలు ఏమి చెప్పకపోవడం గమనార్హం.

# మల్లపురాణీ కుంట ఎఫ్.టీ.ఎల్, బఫర్ జోన్ లో ఇండ్ల నిర్మాణాలు నిజమేనా..!

(మొదటి పేజీ తరువాయి)

ఆక్రమణకు గురైనట్లు తెలుస్తోంది. అయితే ఈ కుంట 173 సర్వే నెంబర్ లో ఉండగా గతంలో ఈ కుంట కు ఆనుకొని కొంతమంది వ్యవసాయం చేశారు. 173 సర్వే నెంబర్ కు పక్కన 172, 171 సర్వే నెంబర్లు ఉండగా, ఆ భూమిని కొంతమంది నాలా కన్వర్షన్ చేసుకుని ఫ్లాట్లు గా చేసి అమ్మకాలు చేపట్టారు. ఆ సమయంలో సంబంధిత ప్రభుత్వ శాఖల నుండి అనుమతులు తీసుకొని నాలాకన్వర్షన్ పూర్తి చేసుకున్న వారు ఆ స్థలాల్లో ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఇటీవల ఇరిగేషన్, నగరపాలక సంస్థ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి మల్లపురాణి కుంట కు సంబంధించిన ఎఫ్.టీ.ఎల్, బఫర్ జోన్ ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. ఇండ్లు నిర్మించుకున్న కొంతమందికి నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో ఫ్లాట్లు, ఇండ్లు నిర్మించుకున్న వారు ఆందోళనకు గురవుతున్నారు. ఒక్కో ఫ్లాట్ కు దాదాపు రూ.20 లక్షలకు పైగా చెల్లించి స్థలాన్ని కొనుగోలు చేయడమే కాకుండా, రిటైర్డ్ అయిన డబ్బులతో ఇండ్లు కట్టుకోవడం జరిగిందని, ఇప్పుడు అధికారులు బఫర్ జోన్ పేరిట తమ ఇండ్లకు నోటీసులు ఇవ్వడం పట్ల ఆ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులు ఇవ్వడం ద్వారానే తాము ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, అప్పుడే వారు ఇది బఫర్ జోన్ కిందికి వస్తుంది అని చెబితే తాము కట్టుకునే వారు మీకు కాదని, అధికారుల తప్పిదాలకు తాము బలి కావలసి వస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది నిజమే కదా. అధికారులు నాలా కన్వర్షన్ సమయంలో ఏ విధమైన డాక్యుమెంట్లు చూసి చేశారు, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సైతం ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చే సమయంలో ఏ విధంగా అనుమతులు ఇచ్చారు అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. ఇట్టి అనుమతులు ఇచ్చిన అధికారులపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా లేక తమ అధికారులే అని కడుపులో పెట్టుకొని దాచుకుంటారా చూడాలి. ఇదిలా ఉండగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మరికొన్ని కుంటలకు కూడా అధికారులు ఎఫ్.టీ.ఎల్, బఫర్ జోన్ మార్కింగ్ చేపడితే ఇంకా ఎన్ని అక్రమాలు వెలుగు చూస్తాయో వేచి చూడాల్సిందే.

# కరీంనగర్ లో ఘనంగా మేయర్ జన్మదిన వేడుకలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి





కరీంనగర్ నగరంలో నగరపాలక సంస్థ మేయర్ యాదగిరి సునీల్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మొదటగా మేయర్ యాదగిరి సునీల్ రావు 33 వ డివిజన్ పరిదిలోని హరిహర అయ్యప్ప దేవాలయాన్ని సందర్శించారు. పుట్టిన రోజు సంధర్బంగా అయ్యప్ప స్వామీ ఆలయం, శివాలయం, వెంకటేశ్వ స్వామీ దేవాలయంలో స్వామీ వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి.. మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ అర్చకులు వేద మంత్రోచ్చరణల మద్య మేయర్ కు ఆశీర్వచనం అందించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయం సిబ్బంది మేయర్ ను గజముల వేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి... స్వీట్లు తినిపించారు. భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మేయర్ ను శాలువాతో సత్కరించి... పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మరో వైపు జీఎస్జీవో ఉద్యోగ సంఘాల నాయకులు మేయర్ యాదగిరి సునీల్ రావు ను కలిసి శాలువాలతో సత్కరించి... పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నగరంలోని తెలంగాణ చౌక్ వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉయ్యాల శ్రీనివాస్ ఆద్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరై పలువురు కార్పోరేటర్లు, పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి... స్వీట్లు పంపిణీ చేశారు. మరో వైపు నగరపాలక సంస్థ కార్యాలయంలో గౌరవ పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ ఉద్యోగుల



ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిగాయి. మేయర్ యాదగిరి సునీల్ రావు పాల్గొని కేక్ కట్ చేశారు. పాలకవర్గ సభ్యులు మేయర్ ను గజమాల వేసి శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందిస్తూ... శుభాకాంక్షలు తెలిపారు. నగరపాలక సంస్థ జేఏసీ ఉద్యోగులు మరియు పలు విభాగాల సిబ్బంది మేయర్ యాదగిరి సునీల్ రావు ను కలిసి పుష్పగుచ్చాలు అందించి... శాలువాలతో సత్కరిస్తూ... బహుమతి ప్రధానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ యాదగిరి సునీల్ రావు ను యూత్ క్లబ్ సభ్యులు పుష్పగుచ్చాలు అందించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరో వైపు మేయర్ యాదగిరి సునీల్ రావు జన్మదిన సంధర్భంగా ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు విద్యాసాగర్, నరెంధర్ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. స్థానిక వెంకటేశ్వర దేవాలయం వద్ద జరిగిన వేడుకలకు మేయర్ హాజరై కేక్ కట్ చేసి... తన చేతుల మీదుగా పేద ప్రజలకు అన్నదానం చేశారు. యూత్ క్లబ్ సభ్యులు అనిల్, హామీద్ ఆద్వర్యంలో భగత్ నగర్ లో ఆహార పొట్లాల పంపిణీ జరిగింది. ఈ సంధర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... నా జన్మదిన వేడుకలను ఘనంగా జరిపి... పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టి నాకు శుభాకాంక్షలు తెలిపిన గౌరవ పాలకవర్గ సభ్యులకు, నగరపాలక సంస్థ ఉద్యోగులకు, జీఎస్జీవో ఉద్యోగ సంఘాల సభ్యులకు, యూత్ క్లబ్ మరియు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు శ్రేణులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో నగరపాలక సంస్థ పాలకవర్గ సభ్యులు, ఉద్యోగులు, పార్టీ శ్రేణులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# సూర్య కథనానికి స్పందించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

గురువారం సూర్య పత్రిక లో ప్రచురణ అయిన అప్పారావు పేట అక్రమ లే అవుట్ లో పర్మిషన్లు రద్దు చేసి కార్యదర్శి ని సస్పెండ్ చేయాలి అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాధు చేసిన రవీందర్ రెడ్డి అనే శీర్షిక ప్రధానంగా ప్రచురణ కావడం జరిగింది.దీనికి వెంటనే స్పందించిన అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి అక్రమ పర్మిషన్ల పై శుక్రవారం క్షేత్ర స్థాయిలోకి వెళ్లి లే అవుట్ లో విచారణ చేశారు.గ్రామంలోని సర్వే నంబర్లు 397/ఈ, 450/సీ, 460, 461, 462, 463, లల్లో కొందరు అక్రమార్కులు ఇల్లీగల్ గా వెంచర్లు వేసి ఫ్లాట్ ల అమ్మకాలు చేపట్టారు. అనుమతి లేని వెంచర్లలో గ్రామ పంచాయతి నిబంధనలకు విరుద్ధంగా గ్రామ పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర్లు అక్రమంగా కేవలం ఒక్క రోజులోనే 17అక్రమ పర్మిషన్లు ఇచ్చి గ్రామ పంచాయతి ఆదాయానికి భారీ గా గండికొట్టినట్లు అధికారులు గుర్తించారు. ఎలాంటి ముందస్తు పబ్లిక్ నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా పర్మిషన్ లు ఇచ్చినట్లు అడిషనల్ కలెక్టర్ విచారణలో వెల్లడైంది. విచారణ రిపోర్టును కలెక్టరుకు అందజేయడంతో కార్యదర్శిని సస్పెండ్ చేశారు. కాగా కార్యదర్శిని సస్పెండ్ చేసినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదని, అక్రమ పర్మిషన్ లను రద్దు చెయ్యాలని ఎలాంటి అనుమతులు లేని వెంచర్ల పై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామానికి న్యాయం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

# ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

నిబంధనల ప్రకారం పన్నులు చెల్లించాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఐదు బెడ్ల కంటే ఎక్కువ ఉన్న ప్రతి ఆసుపత్రి విధిగా పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.50 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తు ఉన్న భవనాలకు అగ్నిమాపక శాఖ నుంచి ఎన్ఓసీ తీసుకోవాలన్నారు. పాత ఆస్పత్రుల నిర్వాహకులు ఆరు నెలల్లోగా పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. బయో మెడికల్ వ్యర్థాలను.. మున్సిపాలిటీకి అందించే వ్యర్థాలతో కలుపవద్దని సూచించారు. అన్ని పత్రాలు తీసుకున్న ఆసుపత్రులకు అనుమతులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రపుల్ దేశాయ్, డీఆర్ఏ కన్వీనర్ ,డీఎంహెచ్ వో సుజాత, నగరపాలిక కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ట్రైనీ ఐఏఎస్ అజయ్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## దుర్శేడ్‌లో ఓటర్ లిస్ట్ ప్రచురణ

సూర్య కొత్తపల్లి/ కరీంనగర్ రూరల్

కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటర్ లిస్ట్ ప్రచారణ చేసారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మ, దుర్శేడ్ మాజీ ఉప సర్పంచు సుంకిశాల సంపత్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర హరీష్ గౌడ్, పాక్స్ డైరెక్టర్ గాజుల అంజయ్య,BLOలు మురళి అనిత, పద్మ రాజేశ్వరి పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు ప్రాధాన్యత క్రమం ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం వివిధ ఇంజనీరింగ్ విభాగాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్ ,వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ క్రింద జిల్లాలో చేపట్టిన పనుల , వాటి పురోగతి వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చివరి దశకు చేరుకున్న అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వాటిని పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు.వరద ప్రభావితం వల్ల మరమ్మత్తులకు గురైన రోడ్లు, ఇతర మౌలిక వసతుల మరమ్మత్తుల నిమిత్తం మంజూరు చేసిన నిధులను వినియోగించుకొని ఆ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మన జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన టాయిలెట్ల నిర్మాణం, మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి కావాలని అన్నారు.ఈ సమావేశంలో టి.ఎస్.ఈ.డబ్ల్యూ.ఐ.సి ఈఈ అనిత, ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబూ, ఈఈ ఆర్,బీ భావ్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యలపై వినతి పత్రం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



డిజిటల్ క్రాప్ సర్వేపై కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతిని టి ఎన్జీవో జిల్లాఅధ్యక్షులు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి అమలులో ఉన్న కష్టనష్టాలను వివరించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వ్యవసాయ శాఖలో 65 శాతం మంది మహిళ ఉద్యోగులు నిర్మానుష ప్రదేశాలు, కొండలు, గుట్టలు లాంటి ప్రదేశాలలో భద్రత కొరబడును, DCSలో 25 మీటర్ల నుండి తీయవలసిన ఫోటోను 500 మీటర్ల నుండి తీసేలా అనుమతించాలి, అదేవిధంగా ప్రతి AEOకు ఒక కోటి రూపాయల రిస్క్ అలవెన్స్ కల్పించాలి, ప్రతి రెవెన్యూ గ్రామస్థాయిలో ఒక వ్యవసాయ సహాయకులు కేటాయించాలి అని తెలియజేయడం జరిగింది. దానికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సాధ్య సాధ్యాలను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాను అన్నారు.వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వ డిజిటల్ క్రాప్ సర్వే తెలంగాణ రాష్ట్రంలో అమరు చేయుచున్న సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారులకు తీవ్ర పనిభారంతో ఆరోగ్యపరంగా, మానసికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖలో AEO'S రైతు భరోసా, రైతు బీమా, పంట రుణమాఫీ, పంట కూత ప్రయోగాలు, వరి ధాన్య సేకరణ, క్షేత్ర సందర్శనలు, రైతులకు నిత్య వ్యవసాయ సూచనలు లాంటి 49 రకాల పనులు నిర్వహిస్తున్నారు వాటికి తోడుగా కొత్తగా డిజిటల్ క్రాఫ్ సర్వేను కూడా వారి నెత్తిన వేశారు అని అన్నారు.ఈ విషయాన్ని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణని కలిసి సమస్యల గురించి ఇతర రాష్ట్రాలలో ఏ విధంగా అమలవుతుందో తెలియజేయడం జరిగింది. దానికి శాసనసభ్యులు స్పందిస్తూ ఈ విషయాన్ని శాఖ మంత్రికి వివరించి ప్రతి ఒక్క గ్రామానికి వ్యవసాయ గ్రామ సహాయకునిగా శాశ్వత పద్ధతిలో లేదా తాత్కాలిక పద్ధతిలో నియమించడానికి తగిన సూచనలు చేస్తానని మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలియజేయడం జరిగింది. కరీంనగర్ శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కి కూడా సమస్యలను గూర్చి విన్నవించడం జరిగింది. వారు సానుకూలంగా స్పందిస్తూ మంత్రుల ద్వారా ముఖ్యమంత్రి వరకు చేరేలా, సమస్యల సాధనకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంని కలిసి సమస్యలు తెలియజేయడం జరిగింది. వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి,సెక్రెటరీ సంగం లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర వెటర్నరీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి గూడా ప్రభాకర్ రెడ్డి, టీఎన్జీవో కేంద్ర సభ్యులు రాగి శ్రీనివాస్ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు చింతల శ్రీనివాస్, కల్లెం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి చెప్యాల రాము, కరీంనగర్ జిల్లా వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్ నినోస్
### బ్లాక్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

**సూర్య కరీంనగర్ టౌన్**

రేకుర్తి కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్(CBSE) విద్యార్థులను విద్యా ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు పోలీసుల యొక్క ఆవశ్యకత, వారి యొక్క పనులను క్లుప్తంగా తెలపడానికి, కరీంనగర్‌లోని పోలీస్ కమి షనరేట్(3-టౌన్) తీసుకు వెళ్లడం జరిగింది. ఇందులో భాగంగా ఇన్స్పెక్టర్ జానీ రెడ్డి ఏ.ఎస్.ఐ సైయ్యద్ అబ్దుల్లా పోలీసుల యొక్క ప్రాముఖ్యతని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అనుభవపూర్వకమైన అభ్యాసం వలన ఎక్కువగా నేర్చుకోగలుగుతారని ఇలాంటి క్షేత్ర పర్యటనలు మరెన్నో జరగాలని ఇంచార్జ్ సంగీతని అభినందించారు.

## ఆఫీస్ చిరునామా మార్పు

హిందుస్తాన్ మైక్రో ఫైనాన్స్ ప్రై.లి. (బిసి పార్ట్నర్ జి.యు.సి.సి) కస్టమర్లకు విజ్ఞప్తి చేసేది ఏమనగా హిందుస్తాన్ ఫైనాన్స్ ఆఫీస్ పాత చిరునామా హిందుస్థాన్ మైక్రో ఫైనాన్స్ ప్రైవేటు లిమిటెడ్ 7-1-507, హనుమాన్ టెంపుల్ ప్రక్కన, మంకమ్మతోట, కరీంనగర్ నుండి H.NO 8-7-296/1/1, మొదటి ఫ్లోర్ హనుమాన్ నగర్ గణేష్ నగర్ బైపాస్ రోడ్డు ఇండియన్ గ్యాస్ ఆఫీస్ పైన కరీంనగర్- పిన్ నెంబర్ 505001 మార్చడం జరిగినది. 01-10-2024 నుండి ప్రారంభం

**రిజినల్ మేనేజర్ - జి.అశోక్**

సెల్ నెం 9908938026

## గమనిక

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో బాలికలు
### జువ్వాడి చొక్కారావు పిల్లల ట్రాఫిక్ అవగాహన పార్కు సందర్శన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అల్ఫోర్స్ ఇ-టెక్నో బాలికల పాఠశాలలోని 8,9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు రోడ్డు భద్రత-వాహన నియంత్రణలు, సూచనలపై అవగాహన పెంపొందించడానికి జువ్వాడి చొక్కారావు పిల్లల ట్రాఫిక్ పార్కులో శిక్షణా యాత్రను నిర్వహించడం జరిగింది. ఈ సందర్శనలో విద్యార్థులు రోడ్డు భద్రతా నిబంధనలు, డ్రైవింగ్ లైసెన్స్ పొందే విధానం,వాహనాల నమోదు తెలుసుకోవడం జరిగింది. మొదలగు అంశాలపై విలువైన సమాచారం ప్రత్యక్షంగా ఆర్. టి. ఓ. అధికారులతో జరిగిన ఆనందకర సమావేశం ద్వారా వాహన దారులకు, వాహన చోదకులకు రవాణా చట్టాలను అమలు చేయడంలో, రోడ్డు నియమాలను క్రమబద్ధం చేయడంలో చేసే పాత్రను విద్యార్థులు స్పష్టంగా తెలుసుకున్నారు. ఈ సందర్శన విద్యార్థుల్లో రోడ్డు భద్రతా పరిరక్షణపై అవగాహన పెంపొందేందుకు ఎంతగానో తోడ్పడుతుంది.ఈ కారక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్‌కి భారతరత్న అవార్డు ఇవ్వాలి

**సూర్య కరీంనగర్ టౌన్**



సెప్టెంబర్ 28న భగత్ సింగ్ 117వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారపు వెంకటేష్, మచ్చ రమేష్‌లు డిమాండ్ చేశారు.ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి ఈ రోజు కరీంనగర్ జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భగత్ సింగ్ జయంతి సందర్భంగా జిల్లాలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు రక్తదాన చేయడం జరిగింది.భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కసిరెడ్డి సందీప్, లంక దాసరి రాహుల్, రాజేష్, అజేయ్, సతిష్, శ్రవణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పండుగచ్చే చెల్లెలా బతుకమ్మ పాట ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ టౌన్**



తెలంగాణ ఆచార,సంప్రదాయాలకు ప్రతీక, మన ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే పూల వేడుక సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ కే.లక్ష్మీకిరణ్ పిలుపునిచ్చారు. కరీంనగర్ ప్రెస్ భవన్ లో కేఎస్ఆర్ కాసం శైలజారెడ్డి రూపొందించిన బతుకమ్మ పాట సీడీని ఆమె ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్,కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్,నిర్వాహకులు రవీందర్ రెడ్డి,కాంతం,రజిత రెడ్డి,ప్రముఖ కళాకారుడు కలర్ సతన్న పాల్గొన్నారు.

## కరీంనగర్లో యోగా బోధకులకు ఇంటర్వ్యూలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయుష్ ఆరోగ్య కేంద్రాల్లో యోగా బోధకులకు శనివారం రోజు స్థానిక రామ్‌నగర్‌లోని మహిళా సంఘ భవనంలో ముఖాముఖి నిర్వహించారు.కరీంనగర్ జగిత్యాల పెద్దపల్లి సిరిసిల్ల నాలుగు జిల్లాల నుంచి 90 పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.డైరెక్టర్ ఆఫ్ ఆయుష్ శాఖ ద్వారా నియమించిన కమిటీ ఆధ్వర్యంలో ఈ ఎంపిక ప్రక్రియ కొనసాగింది.ఇంటర్వ్యూకి 150 మంది అభ్యర్థులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఆయుష్ శాఖ ఇన్చార్జి డాక్టర్ యస్రబ్ సుల్తానా కరీంనగర్ యుర్వేద,హోమియో సీనియర్ వైద్యాధికారులు డాక్టర్ సంజీవ్ కుమార్, డాక్టర్ శేఖర్,కొడిమ్యాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ అనిత రెడ్డి, నేచురోపతి వైద్యురాలు డాక్టర్ రజిత, జిల్లా ఇన్చార్జి వైద్యాధికారులు డాక్టర్ అరుణ, డాక్టర్ శశి ప్రభ,ఆయుష్ శాఖ సూపరిండెంట్లు కనకరాజు, శ్రీనివాస్, డిపిఎంలు ప్రవీణ్ కుమార్,విద్యాసాగర్, తిరుపతి,శివకుమార్, ఆయుష్ ఫార్మసిస్టులు మొహమ్మద్ మునీర్, రాజేశ్వర్,విజయేందర్,సుధాకర్, జలంధర్, అనిల్,పుష్పలత,శ్రీహర్ష సిబ్బంది సంజీవరావు,పుష్ప పాల్గొన్నారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శాతవాహన యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ముందు షాహిద్ భగత్ సింగ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హరికాంత్, ఎబివిపి స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ జెల్లపెల్లి అంజన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరుపతి, మనోజ్, నరేష్, కార్యకర్తలు శివ, ఉదయ్, రాజు, శివ,మల్లేష్,సంజయ్,దినేష్ రాకేష్ విద్యార్థులు, పాల్గొన్నారు.

## అల్పార వితరణ

**సూర్య కరీంనగర్ టౌన్**

బొమ్మకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొల లావణ్య- అన్నా రెడ్డి కుమారుడు కీర్తిశేషులు కొల అదిత్య జన్మదిన సందర్భంగా బొమ్మకల్ సెంటర్ లైటింగ్ ఇటికబట్టీల వద్ద 100 మంది వలస కూలీలకు అల్పార వితరణ చేపట్టడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో ఇంజనీర్ కొల అన్నారెడ్డి, జొన్ చైర్ పర్సన్ లయన్ చింతల కిషన్ పటేల్, క్లబ్ సెక్రటరీ బట్టు రాజేందర్, క్లబ్ ఉపాధ్యక్షులు కాంరెడ్డి రాంరెడ్డి, క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంఈఓకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ రామకృష్ణ ఇటీవల ఇల్లందకుంట మండల ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన కె. రాములు నాయక్‌ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి. రఫీ, భోగం శ్యామ్, భోగం రాజు తదితరులు పాల్గొన్నారు.

## డేటాబేస్ మేనేజ్‌మెంట్ విత్ SQL పై ముగిసిన శిక్షణ తరగతులు

**సూర్య కరీంనగర్ టౌన్**



నగరంలోని వివేకానంద డిగ్రీ, పీ.జీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో B.Com,B.Sc రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు డేటాబేస్ మేనేజ్‌మెంట్ విత్ SQLపై మూడు రోజుల శిక్షణ తరగతులు ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఇ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతు ప్రస్తుత పోటి ప్రపంచంలో ప్రతి విద్యార్థి DBMSపై అవగాహన కల్గి ఉన్నట్లైతే సాఫ్ట్‌వేర్ కంపెనీలలో ఉద్యోగం సంపాదించడం సులువని పేర్కొన్నారు. టాస్క్ ట్రైనర్ బోడ్ల స్వప్న మాట్లాడుతు డేటా బేస్లను యాక్సిస్ చెయడం, డేటాను మార్చడం, నిర్వహించడం, రిలేట్ చేయడం, డేటా రిడండెన్సీ తగ్గించడం, డేటా సమగ్రత సమస్యలను తగ్గించుకోవచ్చడం పై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం టాస్క్ టెక్నికల్ ట్రైనర్ బి.స్వప్నను సన్మానించి జ్ఞాపిక ను అందచేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.సి. హెచ్. శ్రీని వాస్, టి.పి.ఓ డాక్టర్.మహమ్మద్ అబ్దుల్ సలీం,ఏ.సి.ఓ బండి సంపత్ కుమార్,ఏ.వో బండి శ్రవణ్ కుమార్, బి.రామేశ్వరరావు, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ శారద శరన్నవరాత్రి
## మహోత్సవాల ఆహ్వాన పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణం కిసాన్‌నగర్ లోని పరివార సమేత శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గా దేవి ఆలయంలో శ్రీ శారద శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వా నం పేరిట రూపొందించిన పోస్టర్లను శనివారం రోజున వేద పండి తులు పురాణం మహేశ్వర శర్మ, దేవాలయ కమిటీ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. అక్టోబర్ మూడు నుండి 12వ తేదీ వరకు దేవాలయంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరికి ఆహ్వానం పలుకు తున్నట్టు ఆలయ కమిటీ బాధ్యతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు రామ్ శంకర్, సుధాకర్, ఆకుల నరేష్, ఇసపల్లి మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత స్వాతంత్ర్య ఉద్యమ పోరు కెరటం భగత్ సింగ్

**సూర్య కొత్తపల్లి/ కరీంనగర్ రూరల్**




భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ నివాళులు అర్పించారు. ఆయన వెంట బీసీ రాజ్యాధికార సమితి నాయకులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com





# తల్లిదండ్రులను విస్మరించే పిల్లలు శిక్షార్హులే

## - జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

**సూర్య జగిత్యాల అర్బన్**

వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదేనని విస్మరిస్తే శిక్షార్హులేనని చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల ఆర్డీవో,వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద దాఖలు అయిన కేసుల్లో కొడుకులు,కోడళ్ళను ,కూతుర్లను ఆర్డీవో ముందు విచారణకు హాజరయ్యారు. విచారణల్లో రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన ఎడ్ల నర్సమ్మ, గొల్లపల్లి మండలం వెన్నుమట్ల గ్రామానికి చెందిన పోడేటి ఎల్లవ్వ,జగిత్యాల పట్టణంలో పోచమ్మ వాడకు చెందిన బోరే గంగారాం, గణేష్ నగర్‌కు చెందిన కట్ట లక్ష్మీలను ఫిర్యాదులపై ఆర్డీవో విచారణలు జరిపారు. తమ కుమారులనుంచి పోషణ,వైద్య ఖర్చులు ఇప్పించాలనే కేసుల్లో ఆవృద్ధుల తరపున సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తన వాదనలు ఆర్డీవో కు వినిపించారు. కొడుకులు, కోడళ్ళకు ఆర్డీవో కౌన్సెలింగ్ చేశారు.అనంతరం ఆర్డీవో ఫిర్యాదుదారుల, కొడుకుల, కొడళ్ల,



కూతుర్ల వాంగ్మూలంలను విని సాక్ష్యాధారాలు పరిశీలించారు. అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి,నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకుల ను,కోడళ్లను ,కూతుర్లను హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు, సంరక్షణకు ఆదేశించారు. ఈ విచారణ లో ఆర్డీవో కార్యాలయం ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్, సీనియర్ సిటజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కౌన్సెలింగ్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, వెల్ముల ప్రకాష్ రావు, సీనియర్ సహాయకులు పద్మజ,తదితరులున్నారు.

## పల్లె ప్రకృతి వనాల్లో పూల మొక్కలు పెంచాలి

**- పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర జాయింట్ కమిషనర్ శ్రీనివాస్**

**సూర్య పెగడపల్లి**



పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాల్లో పూల మొక్కలు పెంచి ప్రజలకు ఆహ్లాదంగా ఉంచాలని పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర జాయింట్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని శాలపల్లి గ్రామంలో శనివారం పలు అభివృద్ధి పనులు, నేషనల్ పంచాయతీ అవార్డుకు సంబంధించిన రికార్డులు, కంపోస్ట్ షెడ్, నర్సరీ, పల్లె ప్రకృతి వనం వైకుంఠధామంలను పరిశీలించారు. ప్రతిరోజు తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి కంపోస్ట్ షెడ్‌కు తరలించాలని, గ్రామంలోని రోడ్లు, మురికి కాలువలు, ఎప్పటికప్పుడు శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ వేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, సంబంధిత అధికారులకు జాయింట్ కమిషనర్ సూచించారు. పారిశుధ్య పనులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ శాఖ అధికారి రఘువరన్, మండల ఎంపీడీవో ఏ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ రవీందర్,ఎంపీఓ మహేందర్, ఏపీఎం సమత, ఏపీవో అనిల్, పంచాయతీ కార్యదర్శి తిరుపతిపాల్గొన్నారు.

## మండల స్థాయి పోషణ ఆహారం మేళ

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గోనెకాపు సంఘ భవనంలో శనివారం రోజున పోషిక మాసం కార్యక్రమం అంగన్వాడి సూపర్వైజర్ శోభారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆహార ప్రదర్శన, తక్కువ బరువున్న పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని, గర్భిణీలకు చిరుధాన్యాలు సమతుల్య ఆహారం, ఆహార వైవిధ్యం, పరిశుభ్రత, ఐరన్ యొక్క ప్రాముఖ్యత, కిశోర బాలికలకు రక్తహీనత కోసం పౌష్టిక ఆహారము గిరిజన సాంప్రదాయ, ప్రాంతీయ, స్థానిక ఆహార పద్ధతులు పోషణ పై అవగాహన. చిరుధాన్యాలు, కొర్రలు ,సామలు, అరికలు, ఊదలు, అండు కొర్రలు, ప్రతిరోజు గర్భిణీలకు, పిల్లలకు, కిశోర బాలికలకు తినే ఆహారంలో అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి హరీష్, ఏపీఎం శంకర్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ఐకెపిసిసి సురేఖ అంగన్వాడి ఉపాధ్యాయురాల్లు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం

**సూర్య మల్యాల**




మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రంలో శనివారం పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారుఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సప్న అంగన్వాడి టీచర్లు శోభారాణి గంగ శారద పద్మ మమత ఆయలు తల్లులుపాల్గొన్నారు.

## వచ్చే నెల 4న చలో కలెక్టరేట్ ధర్నా

**- రైతు జిల్లా ఐక్య వేదిక నాయకుడు**

**సూర్య - కథలాపూర్**



అక్టోబరు 4న చలో కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమంలో రెట్కతులు పాల్గొని విజయంతం చేయాలని శనివారం రైతు ఐక్య వేదిక నాయకుడు పన్నాల తిరుపతి రెడ్డి కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు రెండు లక్షల రుణ మాఫీ, రైతు భరోసా, వరికి రూ:500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని చింతకుంట, భూషణ్ రావు పేట, తాండ్రీయాల గ్రామాల్లో పర్యటించి రైతులు భారీగా తరలి వచ్చి ధర్నాను విజయవంతం చేయాలని కోరినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, తురుగా శ్రీధర్ రెడ్డి,శశి రెడ్డి, నారాయణ రెడ్డి, సంజీవ రెడ్డి, గంగారెడ్డి,ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి

**సూర్య జగిత్యాల టౌన్**

భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, జిల్లా ఉపాధ్యక్షులు వేముల పొచమల్లు, వేముల దేవరాజం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్ ,మ్యాన సుధాకర్, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, కస్తూరి లక్ష్మ రెడ్డి, మడిషెట్టి మల్లేశం, బసెట్టి ధుబ్బరజం, ఎడమల వెంకట్ రెడ్డి, సిరిపురం గంగారాం, గధసు భూమయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## విస్డం హైస్కూల్లో వైభవంగా ముందస్తు బతుకమ్మ, దసరా వేడుకలు

**సూర్య,రాయికల్**



పట్టణంలోని విస్డం హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ,దసరా వేడుకలను వైభవంగా నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి ఉట్టిపడే విధంగా విద్యార్థుల వేషధారణలు, బతుకమ్మల తయారీ, పిల్లలు పాడిన బతుకమ్మ పాటలు,వాటిపై చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం మహిషాసుర మర్దన కార్యక్రమాన్ని చూస్తూ విద్యార్థులు అంతా కేరింతలు కొట్టారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నివేదిత రెడ్డి,పోషకులు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య - కథలాపూర్**

నేడు మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ వద్ద ఆదివారం భాస్కరా హాస్పిటల్ మేడిపల్లి ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను నిర్వహిస్తున్నట్లు మేనేజ్మెంట్ నిర్వాహకుడు ప్రశాంత్ తెలిపారు.ఈ. శిబిరంలో ఎముకలు, కీళ్ల నొప్పుల, తిమ్మిర్లు, అరికాళ్ళ నొప్పులకు ఎం ఎస్, ఆర్థోపెడిక్ వైద్యులు నాగార్జున పరీక్షలు నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## వర్షాలకు దెబ్బతిన్న రహదారుల అంచనాలు రూపొందించాలి

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

వర్షాలకు దెబ్బతిన్న రహదారుల అంచనాలు రూపొందించాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో రోడ్డు భవనాల శాఖ,ఇరిగేషన్ శాఖ అధికారులు, మున్సిపల్,పంచాయతీ రాజ్ అధికారులతో వారి కార్యాలయాల్లో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పలుచోట్ల రహదారులు,చెరువు మత్తడులు, చెరువు కట్టలు, వంతెనలు, దెబ్బతినగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన నూతన జీవోను అనుసరించి వరదలు,వర్షాలతో దెబ్బతిన్న రహదారుల అంచనాలు రూపొందించాలని ఆయా శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, సంబంధిత శాఖల ఈ ఈ లు,డి ఈ లు, ఏఈలు,అధికారులు,పాల్గొన్నారు.

## దేహ దానానికి డిక్లరేషన్ చేసిన రిటైర్డ్ టీచర్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని 36వ వార్డుకు చెందిన రిటైర్డు టీచర్ పొన్నం నారాయణ గౌడ్ (86) వారి మరణం అనంతరం వారి దేహాన్ని జగిత్యాల మెడికల్ కళాశాలకు అందిస్తామని డిక్లరేషన్ ఇవ్వగా వారిని వారి స్వగృహంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శనివారం సన్మానించి, భగత్ సింగ్ చిత్ర పటాన్ని అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణ గౌడ్ మెడికల్ కళాశాలకి అవయవ దానం ఇవ్వడం అభినందనీయం అని,ఎంతో మందికి ఆదర్శం అని అన్నారు. ఎంతో మంది వైద్య విద్యార్థులు విద్యను అభ్యసించడానికి, ఎనాటమీ తరగతులకు వారి దేహం చాలా ఉపయోగపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,నాయకులు టివి సత్యం ,చేట్పల్లి సుధాకర్,తొలిప్రేమ శ్రీనివాస్, పుఖగోటి భాను తేజరావు, రవి, సాకేత్, సాయి, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్లో స్వచ్ఛతా హి సేవా

**సూర్య, కోరుట్ల టౌన్**



స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనరాలను, తడి పొడి చెత్త వేరు చేసే విధానాన్ని గురించి విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గొనేల మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొపు వెంకటేష్, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, మాతాజీలు, ప్రభంధకారిని సభ్యులు ఉపాధ్యాయులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**సూర్య పెగడపల్లి**

సైన్స్ డ్రామా పోటీలో జిల్లాలో మొదటి స్థానం పొందిన పెగడపల్లి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా ర్థులను శనివారం జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు ఉత్తీర్ణత సర్టిఫికెట్ అందజేసి సన్మానించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని డి ఈ ఓ, అన్నారు. ఈ సందర్భ ంగా విద్యార్థుల ప్రతిభ కృషి చేసినందుకు గాను జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్, జిల్లా సెక్టోరియల్ అధికారి రాజేష్ లు, ఎంఈఓ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు లలిత, లచ్చయ్య, డ్రామా కొరియోగ్రాఫర్ శ్రీధర్‌లను అభినందించారు.

## బాల సధన్ నుండి బాలిక అదృశ్యం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని బీష్మ నగర్‌లో గల బాల సదన్‌లో ఆశ్రయం పొందుతున్న లక్కారపు మల్లేశ్వరి (17) ఈ నెల 27 సాయంత్రం నుండి కనిపించడం లేదని బాల సదన్ నిర్వాహకురాలు ఎడ్ల సుందరమ్మ శనివారం పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎవరికీ చెప్పకుండా ఎటో వెళ్లిపోయిందని ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఆశ్రమ నిర్వాహకురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్ ఎస్ఐ మన్మధరావు కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు. ఈ బాలిక ఆచూకీ తెలిసినచో జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ సెల్. 8712656815,8712573695 నెంబర్లకు తెలుపగలరని ఎస్ఐ కోరారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# పెద్దపల్లి

ఆదివారం 29 సెప్టెంబర్ 2024




# రేవంత్ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం అస్తవ్యస్థం

## - తెలంగాణా ప్రజల చూపు బిజెపి వైపు - టాప్ గేరులో కార్యకర్తల సభ్యత్వ నమోదు
## - బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు మీస అర్జునరావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజాకర్షక పథకాలు వికటించాయని భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరింనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు మీసా అర్జునరావు అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని ఎంబి గార్డునులో రెండవ విడత సభ్యత్వ నమోదుపై కార్యకర్తలతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్జునరావు మాట్లాడుతూ హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి పేదప్రజలపై కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజలకు ప్రత్యామ్నాయం చూపించకుండా ఇండ్లను పడగొట్టడం అమానవీయమన్నారు. బడానేతలను, వ్యాపారస్తులను వదిలి పెట్టి పేదవారిపట్ల కర్కషంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు.

**ప్రజల చూపు బిజెపివైపు**

ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలం అయ్యిందని అర్జునరావు విమర్శించారు. దీంతో ప్రజల దృష్టిని మరల్చేందుకు హైడ్రా పేరుతో నాటకాలాడుతున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పదినెలల్లోనే పూర్తి వ్యతిరేకతను ఎదురుకొంటోందని, దీంతో ప్రజలు బిజెపి వైపి చూస్తున్నారని పేర్కొన్నారు.

**టాప్ గేరులో సభ్యత్వ నమోదు**

దేశవ్యాప్తంగా బిజెపి నూతన సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన వస్తోందని, ఇది మోదీ 3.0 పాలనకు నిదర్శనమని అర్జునరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లాలో సైతం సభ్యత్వ నమోదు జోరుగా సాగుతొందని పెద్దపల్లి పట్టణ, మండల పరిధిలోని 101 బూతులకు గానూ 80 బూతుల్లో సభ్యత్వ నమోదు జరుగుతోందని ఆనందం వ్యక్తంచేశారు. అనంతరం 200 సభ్యత్వాలు చేసిన సీనియర్ నాయకులు బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీషును సన్మానిచారు. ఈ సమావేశంలో నాయకులు పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, తుడి రవీందర్, పెండ్యాల రమేష్, అక్కెపల్లి క్రాంతి కుమార్, పెండ్యాల కరుణాకర్, జంగ చక్రధరరెడ్డి, పెండ్యాల కుమార్, మౌటం నర్సింగ్, పుట్ట రవి, శాతరాజు రమేష్, ఎండి పహీం, మొలుగూరి రాజవీరు, మోర మనోహర్, రేవెల్లి సందీప్, మొండెద్దుల జగన్, శ్రీనివాస్ గౌడ్, మోసం శ్రీధర్, ఉపేందర్, స్వతంత్ర కుమార్, కొమిరిశెట్టి రమేష్, బొంకూరి సాగర్, కనుకుంట్ల స్వామి, మెరుగు రవిందర్, చాట్ల కొండల్, వేల్పుల వెంకటేష్, కాసనగొట్టు విజయ్, మంథని క్రిష్ణ, బండ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించవద్దు

**- మంథని డీఎల్పీఓ సతీష్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించవద్దని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి(డిఎల్పీఓ) కొమ్మెర. సతీష్ అన్నారు.రామగిరి మండలం ముస్త్యాల గ్రామపంచాయతీలో శనివారం ఆయన ఆకస్మికంగా పర్యటించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు జారీ చేశారు. నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలని, ఎస్.డబ్ల్యూ. ఎం షెడ్‌లో సెగ్రిగేషను ప్రక్రియ జరిగి, వర్మీ కంపోస్ట్ తయారు చేయాలన్నారు. ప్లాస్టిక్ లేదా డ్రైవ్ వేస్ట్ ను అమ్మి అట్టి రొక్కమును గ్రామపంచాయతీ ఖాతాయందు జమ చేయవలన్నారు. ఇంటి పన్ను వసూలు అక్టోబర్ 15 లోపు 100% పూర్తిచేసి గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయవలసినదిగా ఆదేశించినారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పారిశుధ్య కార్యక్రమాలు అయిన ఫాగింగ్ చేయించడం, బ్లీచింగ్ చల్లించడం, క్లోరినేషన్ చేయించడం తదితర పనులను నిరంతరం జరగాలని ఆదేశించినారు. ఇట్టి ఆదేశాల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించినచో తగు చర్యలు గైకొనబడునని ఆదేశించారు. ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి ఆయేషా ఉన్నారు.

## క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకొని మంచి మార్గంలో నడవాలి

**- అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మూల స్వాతి గౌడ్**

**సూర్య మంథని**



మంథని కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ మూల స్వాతి గౌడ్ మాట్లాడుతూ రాజీ మార్గం రాజమార్గమని, క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకొని, మంచి మార్గంలో నడవాలని అన్నారు. కుటుంబ తగాదాలు, ఆర్థిక, భూ సంబంధిత కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకొని కోర్టుల సమయాన్ని, కక్షిదారుల సమయాన్ని ఆదా చేసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన లోక్ అదాలత్ లో 360 కేసులను పరిష్కరించి, కొట్టి వేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షులు కే.వి.ఎల్.ఎన్. హరి బాబు,ఉపాధ్యక్షులు కె.రఘోత్తం రెడ్డి, మంథని.సి.ఐ. రాజు, న్యాయవాదులు ఏస్.భాస్కర్ రెడ్డి,కటుకం శ్రీనివాస్, బోట్ల ఆంజనేయులు, శశిభూషణ్ కాచె,కన్నూరి శ్రీ హరి, ఎస్.ఐ.లు డి.రమేష్, పి.చంద్ర కుమార్, అనిల్, బ్యాంక్ అధికారులు మరియు కక్షి దారులు పాల్గొన్నారు.

## మాలల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

**సూర్య మంథని**



ఎన్టిపిసి లక్ష్మి నరసింహ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించనున్న మాలల ఆత్మీయ సమ్మేళనంలో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు నూకల శంకర్,మాల మహానాడు సంఘం నాయకులు నూకల బానయ్య, ఎరుకల రమేష్, అప్పాల పోచమల్లు,రాదండి శంకర్,ఆర్ల బాపు, ఆర్ల జ్ఞాని, భోగి చంద్రశేఖర్‌లు కోరారు.శనివారం మంథనిలో జరిగిన సమావేశంలో వారు వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం.వంశి, ఎమ్మెల్యే గడ్డంవివేక్, కె.ఆర్ నాగరాజు, మల్లెపల్లి లక్ష్మయ్య, గోపీనాథ్,రవీందర్, డిగంబర్ కాంబ్లి,మామిడి నారాయణ, ముఖ్య అతిథులుగా హాజరవుతారని వారు పేర్కొన్నారు.నేడు జరిగే ఆత్మీయ సమ్మేళనానికి మాల జాతి బిడ్డలందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. సమావేశంలో నారమళ్ళ లక్ష్మణ్,ఎరుకల వెంకన్న, బొడ్డేళ్లరవి,ఎడ్ల కిష్టయ్య, ఎరుకల పోశం,జంజర్ల రాజు,నారమళ్ళ నరేష్, దాసరి.గట్టయ్య,జంజర్ల. సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పాత మడిపల్లి మండల పరిషత్ ప్రైమరీ స్కూల్‌లో శనివారం అధికారులు ఎన్ డి పి ఎస్ ప్రోగ్రాం నిర్వహించి మాదక ద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ ఆరేల్లి లక్ష్మణ్, వర్కిల్ల శోభ, చిటికెల కవిత, స్వరూప, పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెద్దపల్లి జిల్లా భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (USFI) కార్యదర్శి రామగల్ల సురేష్ ఆధ్వర్యంలో సాహిద్ భగత్ సింగ్117వ జయంతి వేడుకలను ఘనంగా ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రం కోసం 24 సంవత్సరాల వయసులోనే బ్రిటిష్ ప్రభుత్వంపై బాంబు దాడి చేసి అరెస్టై ఉరికంబాన్ని ముద్దాడిన యోధుడన్నారు. భవిష్యత్ తరాలు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉద్యమాల పోరాట నిప్పు కణి క భగత్ సింగ్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు అఖిల్ నరేష్ సాగర్ సంపత్ రాజు ఆకాష్ అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడికి పితృవియోగం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస ముదిరాజ్ తండ్రి బర్ల శంకర్ శుక్రవారం రాత్రి అనారోగ్యానికి గురై మృతి చెందారు. ఈ సందర్భంగా వారి పార్థివ దేహానికి శనివారం ముత్తారం మండలం మాజీ జెడ్పిటిసి, పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ చొప్పరి సదానందం ముదిరాజ్,సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు కాటం సత్యం తదితరులు నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియలో పాలొని పాడే మోశారు. వారి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బ్రిడ్జి పై ఇరుక్కున్న లారీ... ట్రాఫిక్ జామ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ తెలంగాణా చౌరస్తాలో బ్రిడ్జిపై శుక్రవారం రాత్రి లారీ ఇరుక్కునిపోవడంతో ట్రాఫిక్ జామ్ అయింది. ఇసుక లారీ మధ్యలో చెడిపోయింది. డీజల్ అయిపోవడంతో,లారీ మధ్యలో ఇరుక్కునిపోయింది. రెండు గంటలు ట్రాఫిక్ జామయ్యింది. జెసిబి సహాయంతో లారీని తొలగిస్తున్నారు.

## రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుని మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ యూపిఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రాదండి. సదయ్య శనివారం మృతి చెందాడు. ఎస్.జి.టి ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సదయ్య, గత జూలైలో మంథని మండలం పోతారం పాఠశాల నుండి రత్నాపూర్ పాఠశాలకు బదిలీపై వచ్చారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురైన ఇతను చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇతని అంత్యక్రియలు గోదావరిఖనిలో జరిగగా, స్థానిక హెచ్.ఎం బుర్రి శ్యామ్ అంత్యక్రియలలో పాల్గొన్నారు. ఉపాధ్యాయుని మృతికి తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి,మాజీ ఎంపీటీసీ ధర్మల.రాజసంపాత్,మాజీ పాఠశాల చైర్మన్ నగునూరి శ్రీనివాస్ గౌడ్ సంతాపం వెలబుచ్చారు.

## రాజీ మార్గమే రాజ మార్గం-లోక్ అదాలత్‌లతో సమ న్యాయం

**- జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్**

**సుల్తానాబాద్**

రాజీ మార్గమే రాజ మార్గం అని, లోక్ అదాలత్‌లతో ఇరువర్గాలకు సమ న్యాయం అందుతుందని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని మండల న్యాయసేవాదికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిఫ్ కోర్టు అవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని, ఇరు వర్గాల రాజీతో కేసులు పరిష్కరించుకోవచ్చునీ, తద్వారా ఇరువర్గాలకు సమ న్యాయం అందుతుందని అన్నారు. లోక్ అదాలత్‌లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలు, సివిల్ కేసులకు సంబంధించిన 896 కేసులు పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏపిపి శ్యాం ప్రసాద్, ఏజీపి ఆవుల లక్ష్మీరాజం, లోక్ అదాలత్ సభ్యులు ఆలూరి శ్రీనివాస రావు, సిఐ సుబ్బారెడ్డి, సుల్తానాబాద్, జూలపల్లి, శ్రీరాంపూర్ ఎస్సైలు శ్రవణ్ కుమార్, శ్రీధర్, వెంకటేష్ లతో పాటు పలువురు న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## గుడుంబా విక్రయిస్తే కఠిన చర్యలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గ్రామాల్లో అక్రమ గుడుంబా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ ఎండి వకీల్ పేర్కొన్నారు. శనివారం అక్రమంగా గుడుంబా విక్రయిస్తున్న కాల్వ శ్రీరాంపూర్ మండల మండలానికి చెందిన ఐదుగురు మహిళలను బైండోవర్ చేశారు. మండల పరిధిలో గుడుంబా తయారుచేసిన, విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తాహసిల్దార్ ఎండి వకీల్ హెచ్చరించారు.



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 29 సెప్టెంబర్ 2024



# యువత అవకాశాలను అందిపుచ్చుకోని ఉన్నత స్థానాలకు ఎదగాలి

## - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య రుద్రంగి**

యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో రుద్రంగి మండల కేంద్రంలో రెడ్డీస్ ఫంక్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికిప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. జాబ్ మేళాకు జిల్లాతో పాటు హైదరాబాద్ వివిధ జిల్లాలకు చెందిన పలు ప్రైవేటు కంపెనీలు దాదాపు 12 వచ్చాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అక్కడ ఏర్పాటు చేసిన ఆయా సంస్థల స్టాల్స్ ను సందర్శించారు. ఆయా సంస్థల్లో ఎందరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తారు? ఉద్యోగం చేసేది ఎక్కడ? చేసే పని ఏమిటి? వేతనాలు ఎంత ఇస్తారు? వసతి సౌకర్యం కల్పిస్తారా తదితర అంశాలపై ఆరా తీశారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దాదాపు ఈ తొమ్మిది నెలల్లో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని వెల్లడించారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఇప్పటికే జాబ్ క్యాలెండర్ విడుదల చేసిందని గుర్తు చేశారు.గతంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, వేములవాడ పట్టణంలో మెగా జాబ్ మేళా నిర్వహించా




మని పేర్కొన్నారు.. పట్టణ కేంద్రాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా యువత యువకులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.యువతకు ఉద్యోగావ కాశాలు కల్పించే అంశంపై పక్కా ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. హైదరాబాద్లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నదని వివరించారు. ప్రభుత్వఉద్యోగాలతోపాటుగా ప్రైవేటు కంపెనీల్లో యువతకు కొలువులు ఇప్పించేందుకు జాబ్ మేళాలు చేపడుతున్నదని పేర్కొన్నారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువత వివిధ అంశాల్లో ప్రత్యేక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని పిలుపు నిచ్చారు. యువత ఉద్యోగాలు ఎక్కడ వచ్చినా వెళ్లాలని సూచించారు.వేములవాడ నియోజకవర్గ పరిధిలో ప్రతినెల ఆఖరి శనివారం జాబ్ మేళాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. ప్రజా ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ ముందుకు పోతున్నామని రుద్రంగిలో పుట్టి పెరిగిన వాడిగా మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు.. మొన్నటి రోజున రుద్రంగిలో స్మశాన వాటిక నిర్మాణానికి జిల్లా కలెక్టర్ పరిశీలించారని అలాగే గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళను కోటీశ్వరులు గా చేసే లక్ష్యంతో ముందుకు పోతున్నారు. ప్రతి ఏటా 20 వేల కోట్లు వెచ్చించి బ్యాంకు ద్వారా వారి జీవన ఉపాధిని పెంపొందించే కార్యక్రమాన్ని చేపడుతు మహిళా సాధికారికత లక్ష్యంగా ముందుకు పోతున్నారు.గతంలో మహిళలను లక్ష అధికారులు చేయడం లక్ష్యంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి మహిళలకు పావలా వడ్డీకి రుణాలు మంజూరు, తదుపరి వడ్డీలేని రుణాలను మంజూరు చేశారని గుర్తచేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళలకు 600 కోట్ల బ్యాంకు రుణాలు ఇప్పిస్తున్నామని,మహిళలకు ఉపాధి కోసం 125 రకాల ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. వాటిని మహిళా తల్లులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## క్రీడాకారులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో యువజన,క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి,జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్,జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి అజ్మీరారామదాసు హాజరై ఉత్సవాలను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు,పాటలు, రచనలు,చిత్రలేఖనం,ఉపన్యాసం,వైజ్ఞానిక ప్రయోగాలలాంటి రంగాలలో అభిరుచి మేరకు ప్రావిణ్యం సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.విద్యార్థులు వారు ఎంచుకున్నా రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు.జాతీయ స్థాయిలో నిర్వహించే యువజన ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువజన ఉత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో 15 సంవత్సరాల వయస్సు నుంచి 29 సంవత్సరాల వయసు గల యువతీ,యువకులకు జానపద నృత్యం, గేయాలు,వ్యాసరచన,చిత్ర లేఖనం వంటి సామూహిక,వ్యక్తిగత ప్రదర్శనలతో జిల్లా స్థాయిలో ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్ర,జాతీయ స్థాయిలో ఆదర్శంగా నిలవాలని అన్నారు.ఇట్టి పోటీలలో సుమారు 350 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహాద్ అలీ బేగ్,మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,కౌన్సిలర్ రాపెల్లి అరుణ లక్ష్మీనారాయణ, ఎస్జిఎఫ్ సెక్రెటరీ దేవత ప్రభాకర్,యువతీ, యువకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బదిలీపై వెల్లిన ఉపాధ్యాయునికి సన్మానం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం దేవుని తండాలో గత పదమూడున్నర సంవత్సరాలు ఉపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వర్థించి ఇటీవల బదిలీపై మూడపల్లి-2 కి వెల్లిన ఉపాధ్యాయులు గంగాధర రమేష్ ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా రమేష్ మాట్లాడుతు ఈ మారుమూల తండాలో పనిచేసిన కాలంలో గ్రామస్తులు పాఠశాల అభివృద్ధికి చాలా సహకరించారని పిల్లల భవిష్యత్తు పాఠశాలలోనే తీర్చిదిద్దబడుతుందని అలాంటి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాద్యత మనందరిపై ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు, గడిమల్ల సురేష్,కటుకూరి ముఖేష్, ఉపాధ్యాయులు, శ్రీనివాస్, గ్రామస్తులు, భూక్య తిరుపతి,బానోత్ బావుసింగ్, బానోత్ సునీల్, నునావత్ శ్రీనివాన్, అజ్మీరా రంగవ్వ,పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి వేడుకలకు భూమి పూజ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణం గాంధీనగర్ మార్కెట్ ఏరియాలో శ్రీ తుల్జా భవాని సేవా సమితి ఆద్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తుల్జా భవాని సేవా సమితి గౌరవాధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్ మాట్లాడుతూ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఈ శరన్నవరాత్రి ఉత్సవాలలో నిత్య అన్నదాన కార్యక్రమాలు,ప్రత్యేక పూజా కైంకర్యాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.భక్తులందరూ పూజా కార్యక్రమాలలో పాల్గొని శ్రీ తుల్జా భవాని సేవా సమితి అమ్మవారిని దర్శించుకుని ఆ అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. భూమి పూజ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గుండ్లపెల్లి పూర్ణచందర్, శ్రీరాముల రవిందర్, కమిటీ సభ్యులు సాప పురుషోత్తం, గజభీంకార్ నారాయణ, అన్నల్ దాస్ సాయిలు, అన్నల్ దాస్ బలరాం, వలుస చంద్రశేఖర్, చిలుక శ్రీనివాస్, వలుస లక్ష్మణ్, వాసాల లక్ష్మీనారాయణ, తీగల రాజు గౌడ్ మరియు భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి చేనేత సెల్ కన్వీనర్‌గా సుంచు ప్రకాష్

**సూర్య సిరిసిల్ల టౌన్**



కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోమ్ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రోత్సాహంతో రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి చేనేత కన్వీనర్‌గా సుంచు ప్రకాష్‌ను నియమించడం జరిగింది.ఇట్టి నియామక పత్రాన్ని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ డి కె.అరుణ,బిజెపి రాష్ట్ర చేనేత విభాగం కన్వీనర్ మచ్చ సుధాకర్ రావుల చేతుల మీదుగా అందించారు.జిల్లా బిజెపి చేనేత సెల్ కో కన్వీనర్లుగా వేముల రజినీకాంత్, అన్నల్దాస్ వెంకటేశం,రుద్ర శ్రీధర్,భోగ కమలాకర్ వద్నాల శ్రీకాంత్,ఎనగందుల గణేష్,పిస్కా వెంకటేశం,గజ్జెల్లి అశోక్‌లను నియమించారు. ఈ నియామకానికి సహకరించిన జిల్లా బిజెపి నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## మైసమ్మ తల్లీ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో గడిల మైసమ్మ తల్లీ నూతన ఆలయ నిర్మాణానికి మాజీ సర్పంచ్ గొడిశెల జితేందర్ గౌడ్ శనివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. జితేందర్ గౌడ్ గ్రామ అభివృద్ధితో పాటు ఆలయాల పున నిర్మాణంకు గాను స్వంత ఖర్చులు పెట్టి పూర్తి చేయడం,దేవాలయాల్లో భక్తులకు అన్నీ వసతులు కల్పించడంపట్ల గ్రామ పెద్దలు,కుల సంఘాలు, యువకుల మన్ననలు పొందుతున్నారు. అభినందనలు తెలిపారు.

## నాటు సారా సామాగ్రి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

### - ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ ఎం శ్రీనివాస్

**సూర్య గంభీరావుపేట**



నాటు సారా సామాగ్రి తరలి స్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ ఎం శ్రీనివాస్ తెలిపారు.శుక్రవారం గంభీరావుపేట మండలం నాగంపేట లింగన్నపేట లక్షింపూర్ తండాల యందు నాటు సారా సామాగ్రి రవాణా జరుగుతున్న నమ్మదగిన సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆల్టో కారులో 50 కేజీల బెల్లం 10 కేజీల పట్టిక 5 లీటర్ల సారా తరలిస్తున్న కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలానికి చెందిన అజ్మీరా నాజం ను పట్టుకొని అరెస్టు చేశామని, గంభీరావుపేట మండలంలో నాటు సారాయి తయారు చేసిన అమ్మకాలు జరిపిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, 8712658830 నెంబర్ కు కాల్ చెయ్యాలనివివరాలు గొప్యంగా ఉంచుతామని సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు రాజు మల్లేష్ కిషోర్ కృష్ణ కాంత్ భవానీ తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం లింగంపేటకు గ్రామానికి చెందిన తర్రే లక్ష్మణ్ పాడిదెలు విద్యుత్ షాక్‌తో ఇటీవల మృతిచెందగా బాధిత రైతు లక్ష్మణులకు సెస్ సంస్థ నుండి 80 వేల రూపాయలు మంజూరు కాగా సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావుకు శనివారం అందజేశారు, ఆర్థిక సాయం మంజూరు చేసిన సెస్ చైర్మన్ చిక్కాల రామారావుకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ జలగం కిషన్ రావు పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు పెగ్గర్ల రమేష్ రావు, నాయకులు ద ప్పుల అశోక్, ముకుందరావు బత్తుల కమలాకర్ ఆకుల ఎల్లయ్య వేణు రవి తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారికి ఘన సన్మానం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల విద్యాధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన నూతన మండల విద్యాధికారి ఓరుగంటి వినయ్ కుమార్ ను చందుర్తి డిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున మండల కేంద్రంలోని స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నూతన మండల విద్యాధికారి వినయ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్ శ్రీనివాస్ వంగ తిరుపతి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణంలోని కాటన్,పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకొని కొత్త పుంతలు తొక్కాలని ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. శనివారం పట్టణంలో జరిగిన పాలిస్టర్ వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను అభినందించారు. అనంతరం ఆయన మాటాడుతూ రాష్ట్రంలో వస్త్ర పరిశ్రమ అంటేనే టక్కున సిరిసిల్ల పేరు గుర్తుకు వస్తుందని అన్నారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ పురోగతిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు దృష్టి సారించారని,త్వరలోనే నేతన్నల సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే గత ప్రభుత్వ హయాంలో బకాయి పడ్డ 197 కోట్ల నిధులు విడుదల చేశామన్న ఆయన, త్వరలోనే మరో 40 కోట్ల నిధులను విడుదల చేయబోతున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో తయారుచేసిన మరో ఏడు లక్షల చీరలు మిగిలి ఉన్నాయని వాటిని కూడా వాడుకొని డబ్బులు చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. వస్త్ర పరిశ్రమను ఆదుకునేందుకు కోటి 30 లక్షల చీరలకు అవసరమైన ఎనిమిది కోట్ల మీటర్ల వస్త్రం తయారు చేయించి స్వశక్తి సంఘాల మహిళలకు పంపిణీ చేసేందుకు ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సిరిసిల్ల పట్టణంలో వస్త్ర వ్యాపారుల అభ్యర్థన మేరకు పవర్ సబ్సిడీని 10 హెచ్పీ ల నుండి 20 హెచ్పి లకు పెంచేందుకు కృషి చేస్తున్నామని ఆది శ్రీనివాస్ వెల్ల డించారు. పట్టణంలో యార్న్ డిపో ఏర్పాటు చేయాలని పరిశ్రమ వర్గాలు కోరాయన్న ఆయన,ఆ ప్రతిపాదన కూడా అమలు చేయబోతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వస్త్ర పరిశ్రమకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గతం లో కంటే మెరుగైన ఉపాధిని కల్పించే దిశగా తమ మంత్రులు, ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి,మాజీ టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగీతం శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి తో పాటు వస్త్ర పరిశ్రమ ప్రముఖులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

---

# పిల్లలందరికీ అవసరమైన పోషకాలు అందించేందుకు పటిష్ట చర్యలు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## - ప్రతి బుధవారం అంగన్వాడి కేంద్రాల్లో పోషక లోపం పిల్లల తల్లితండ్రులతో సమావేశం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




పిల్లలందరికీ అవసరమైన పోషకాలు అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం పెద్దపల్లి లోని నందన గార్డెన్స్ లో నిర్వహించిన పోషణ్ మహ్ 2024 జిల్లా స్థాయి సమావేశం,గర్భిణులకు శ్రీమంతం, పసిపిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, ప్రతి పిల్లవాడి ఎత్తు, బరువు పరిశీలించి సరైన వివరాలు నమోదు చేయాలని, పోషక లోపాలు ఉన్న పిల్లలకు బాలామృతం తప్పనిసరిగా అందజేయాలని కలెక్టర్ అంగన్ వాడి టీచర్లకు సూచించారు. ప్రతి బుధవారం పోషక లోపం ఉన్న పిల్లల తల్లి తండ్రులతో పిల్లల అందించాల్సిన పోషకాహారం, పాటించాల్సిన శుభ్రత పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గుడ్ల నాణ్యతను పరిశీలించాలని, నాణ్యత లేని, సైజ్ తక్కువ ఉన్న గుడ్లను తిరస్కరించాలని కలెక్టర్ తెలిపారు. పాలు, పప్పు సరఫరా మొదలగు అంశాలలో ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు అనీమియా ఉంటే అవసరమైన పోషకాహారం, మందులు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుమాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలో అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనం నిర్మించేలా అనువైన స్థలం గుర్తించి కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేసే బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు కే.రేవతి, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, సిడిపిఓ లు, అంగన్ వాడి టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# రాంలీలా కార్యక్రమం పార్టీలకు అతీతంగా జరిపించాలి

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి రాంలీలా పేరుతో కోటి రూపాయల వసూళ్లకు శ్రీకారం

## - షాడో వ్యక్తిని పెట్టి నియోజకవర్గంలో వసూళ్ళు ప్రారంభం

## - మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**సూర్య తిమ్మాపూర్**



రాంలీలా కార్యక్రమం పార్టీలకు అతీతంగా జరిపించాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు.కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యుడు రసమయి బాలకిషన్ మాట్లాడుతూ పదేళ్లుగా రాంలీలా కార్యక్రమాన్ని మా స్వంత డబ్బులతో నిర్వహించామన్నారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రాంలీలా పేరుతో కోటి రూపాయల వసూళ్లకు పాల్పడుతున్నాడు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలకు 20లక్షలు వసూళ్లు చేయాలని మండల నాయకులకు హుకుం జారి చేశారని అన్నారు.కార్యక్రమానికి నేను 10 లక్షలు ఇస్తా ఎమ్మెల్యే కవ్వంపల్లి నువ్వు 10 లక్షలు తెస్తే ఇద్దరం కలిసి కార్యక్రమాన్ని నిర్వహిద్దాం అని అన్నారు.కన్నతల్లికి అన్నం పెట్టలేని ఓ వ్యక్తిని షాడో లాగా పెట్టి నియోజ కవర్గంలో వసూళ్లకు పాల్పడుతున్నాడు. క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధం లేని మురళీధర్ రెడ్డి అనే వ్యక్తి అక్రమ వసూళ్లకు చేస్తున్నాడు.పేద ప్రజలు వచ్చే క్యాంపు కార్యాల యానికి సెన్సార్ వేలిముద్రలు పెట్టడంతో ప్రజ లు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ప్రజలు కష్టాలు చెప్పుకునేదుకు వస్తే లోపలికి అనుమతి లేదు అని అన్నారు . అక్రమ వసూళ్లు ఆపక పోతే, ఎల్ఎండి అమరవీరుల స్థూపం నుండి 1000 మందితో హైదరాబాద్ అమరవీరుల స్థూపం వరకు పాదయాత్రగా వెళ్లి, రాష్ట్ర డిజీపీకి కాప్లైంట్ చేస్తా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, రావుల రమేష్, మాతంగి లక్ష్మణ్, పొన్నాల సంపత్, మడుపు శ్రీనివాస్ రెడ్డి, గూడ తిరుపతి, తదితరులు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

---

# భారీ వర్షాలకు దెబ్బతిన్న వాటిని మరమ్మతులు చేపట్టండి

## - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ స్తంభాలు, పైపులైన్లు, కల్వర్టులకు మరమ్మత్తులు చేయించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్, ఎన్ పీడీసీఎల్ తదితర శాఖల అధికారులతో సమావే శమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఆగస్టు 31 నుంచి ఈనెల 8 వరకు కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో బురద, చెత్త ను తొలగించాలన్నారు. ఈ పనులకు అవసరమయ్యే అంచనాలను రూపొందించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ఆయా శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నవజాత శిశు యూనిట్‌లో అవసరమైన పరికరాల ఏర్పాటుకు చర్యలు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



నవజాత శిశు యూనిట్ లో అవసరమైన పరికరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్ తో కలిసి పరిశీలించారు.ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న నవజాతు శిశువుల ప్రత్యేక విభాగాన్ని కలెక్టర్ పరిశీలించారు. నవజాతు శిశువుల సంరక్షణ యూనిట్ లో అవసరమైన పరికరాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నవజాత శిశువుల సంరక్షణ యూనిట్ లో అవసరమైన 25 నుంచి 30 లక్షల గల పరికరాలను తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూపు సహకారంతో సిఎస్ఆర్ లో భాగంగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రీతి, ప్రాజెక్టు మేనేజర్ మేరీ, నల్ల ఫౌండేషన్ నల్ల మనోహర్ రెడ్డి.జిల్లా సుపరిండెంట్ డా.శ్రీధర్, ఆర్.ఏం.ఓ.డా.రవీందర్, సీనియర్ పిల్లల వైద్యులు డా.వాసుదేవ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది,పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

## - ఆర్డీఓ మహేశ్వర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వయోవృద్ధుల సంరక్షణ చట్టం అమల్లో భాగంగా వృద్ధుల నుండి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఆర్డీఓ మహేశ్వర్ అన్నారు. వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా వృద్ధుల సంరక్షణ చట్టాలపై స్థానిక జడ్పీక్వార్టర్స్‌లో గల వయోవృద్ధుల డేకేర్ సెంటర్‌లో శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు హాజరైన ఆర్డీఓ మాట్లాడుతూ వయోవృద్ధుల నుండి వస్తున్న ఫిర్యాదులపై ప్రతి నెలా రెండు సార్లు సమావేశమై కేసులను పరిష్కరిస్తామని తెలిపారు. వయోవృద్ధుల డేకేర్ సెంటర్‌లో వయోవృద్ధుల సమస్యలపై కౌన్సిలింగ్ నిర్వహిస్తామని అన్నారు. వృద్ధుల రక్షణకు ఎటువంటి సాయం చేయడానికైనా సిద్ధంగా ఉన్నానని తెలిపారు. వృద్ధులు తమ సమస్యలపై ఆన్‌లైన్‌లోనూ ఫిర్యాదు చేయవచ్చని, వయోవృద్ధుల హెల్ప్‌లైన్ 14567 కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ఈ సదస్సులో అడ్వకేట్ కొమురయ్య వయోవృద్ధుల సంరక్షణకు అమలులో ఉన్న చట్టాలను గురించి వివరించారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలపై ఉందని అన్నారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ నియమావళిని ప్రభుత్వం 2011లో రూపొందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అర్బన్ సిడిపిఓ కె.సబితాకుమారి, డిఐఓ సాజిదా, వయోవృద్ధుల సంక్షేమ సంఘం బాధ్యులు వుచ్చిడి మోహన్‌రెడ్డి, సముద్రాల జనార్ధన్‌రావు, పెండ్యాల కేశవరెడ్డి, మోసం అంజయ్య, వేల్పుల రామేశం పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలి

## - ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రీయ విద్యా పరిశోధన శిక్షణా సంస్థ, పాఠశాల విద్యాశాఖ కరీంనగర్ జిల్లా పక్షాన జిల్లాస్థాయి సైన్స్ గ్రామ ఫెస్టివల్ స్థానిక స్థానిక ఫిలిం భవన్ లో శనివారం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా శిక్షణా కలెక్టర్ అజయ్ యాదవ్, ఐ.ఏ.ఎస్. పాల్గొని మాట్లాడుతూ కృత్రిమ మేధ కన్నా మానవ మేద చాలా గొప్పది అన్నారు. అందుకే విద్యార్థులు ప్రశ్నించడం నేర్చుకోవాలని, ప్రశ్నిస్తేనే మానవ ప్రగతి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి పోటీలు ప్రేరణ ఇస్తాయని, ముఖ్యంగా చదివిన దాని కంటే విన్నది,విన్నదాని కంటే చూసింది బాగా గుర్తుంటుందని, నాటకీకరణ ద్వారా బోధిస్తే పిల్లలకు సులువుగా అర్థమవుతుందని వారు అన్నారు.విద్యార్థి దశలో స్టేజి ఫియర్ లేకుండా అన్నీ కార్యక్రమాలల్లో, పోటీల్లో పాల్గొంటే భవిష్యత్ లో ఎదుర్కోబోయే ఉద్యోగ ఇంటర్వ్యూల్లో విజయం సాధించవచ్చని వారు పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్



రావు మాట్లాడుతూ వచ్చే తల్లిదండ్రుల సమావేశంలో అన్ని పాఠశాలలో ఒక డ్రామా ప్రదర్శన ఇవ్వాలని ఆయన కోరినారు. పిటిఏలో పిల్లల ప్రదర్శన కరీంనగర్ అర్బన్ నుండి ప్రారంభించాల్సిందిగా ప్రధానోపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులు మంచి ప్రదర్శనలు ఇస్తున్నారని,అది అభినందనీయమని వారు పేర్కొన్నారు. మనం ఎప్పుడూ కృత్రిమ మేధస్సును మనుషుల మేధస్సుతో పోల్చరాదన్నారు. సైన్స్ అధికారి చాడ జైపాల్ రెడ్డి కార్యక్రమానికి స్వాగతం తెలిపి గతంలో సౌత్ ఇండియా డ్రామా ఫెస్టివల్ కు రెండుసార్లు కరీంనగర్ జిల్లా ఎంపిక కావడం విశేషంగా తెలిపారు. విద్యార్థుల కొరకు అనేక సైన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సైన్స్ మ్యూజియంను విద్యార్థులందరూ సందర్శించేలా ఉపాధ్యాయులు చూడాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి ప్రమోద మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సరితలు, న్యాయ నిర్ణేతలుగా గాజుల రవీందర్, నంది శ్రీనివాస్, కే సత్యనారాయణ,వి ఆంజనేయులు కే ఎస్ అనంతాచార్యులు పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాలకు సంబంధించిన 23 విద్యార్థి బృందాలు పాల్గొని డ్రామాలు ప్రదర్శించాయి. ఇందులో నుండి ఒకే ఒక బృందం రాష్ట్ర స్థాయికి ఎంపిక జరుగుతుందని సైన్స్ అధికారి అన్నారు. విజేతలుగా ప్రథమ బహుమతి:పారమిత హై స్కూల్, మంకమ్మతోట, కరీంనగర్, ద్వితీయ బహుమతి: సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, సి.బి.ఎస్.ఇ. కొత్తపల్లి హవేలీ, తృతీయ బహుమతి:భగవతి హై స్కూల్, కరీంనగర్ గెలుపొందారు.

# వెండి తెరపై తెలంగాణా కీర్తి పతాకం పైడి జైరాజ్

## - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ జాతి గర్వించదగిన అద్భుతమైన కళాకారుడు, దర్శకుడు, నటుడు, నిర్మాత పైడి జయరాజ్ అని, స్వాతంత్ర్యానికి పూర్వమే ముంబైకి వెళ్లి అక్కడ బాలీవుడ్ లో తనదైన ప్రతిభతో ప్రత్యేక ముద్ర వేసి గొప్ప హీరోగా వెలుగొందాడని, కరీంనగర్ నుంచి మొదలెట్టి హైదరాబాద్ వ్యాయామశాలలలో శిక్షణ పొంది, జాతీయ చలనచిత్ర సీమను కొన్ని దశాబ్దాల కాలం పాటు ఏలిన గొప్ప నటుడు పైడి జైరాజ్ అనీ, సినిమాలలో నటించాలనే తన కలను సాధించడం కోసం ఎన్నో కష్టాలను ఎదుర్కొని గెలిచిన జైరాజ్ జీవితం ఒక వ్యక్తిత్వ వికాస పాఠం అనీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కొనియాడారు. ఆయన స్ఫూర్తితో తెలంగాణలో సినీరంగంలో ఎదుగుదామనుకునే నవ యువ దర్శకులు, నటులు ముందుకెళ్లాలని ఆయన



సూచించారు. పైడి జయరాజ్ 115వ జయంతి సందర్భంగా ప్రముఖ జర్నలిస్ట్, నంది పురస్కార గ్రహీత పొన్నం రవిచంద్ర, పైడి జయరాజ్ జీవితం పై రాసిన "ద ఫస్ట్ యాక్షన్ హీరో " పుస్తకాన్ని సచివాలయంలో ఈరోజుముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.పుస్తక రచయిత పొన్నం రవిచంద్ర పైడి జయరాజ్ 1980లోనే దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని పొందారని, దాదాపు 130కి పైగా సినిమాలలో హీరోగా నటించారని, మూకీ సినిమాల కాలం లోనే తెలంగాణ ప్రాంతం నుంచి ముంబైకి వెళ్లి ఆనాటి పృథ్వీరాజ్ కపూర్, శాంతారామ్,అశోక్ కుమార్ వంటి గొప్ప నటుల సరసన తనదైన ముద్రను వేసి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగురవేశాడు అని వివరించారు. ఆయన జీవిత చరిత్రని పుస్తకం గానే కాకుండా, డాక్యుమెంటరీగా కూడా తీశామని, దీనికోసం వందలాది ఫోటోగ్రాఫ్ లను జైరాజ్ వారసుల నుంచి సేకరించి ఈ గ్రంథ రచన చేశామని వివరించారు. ఆయన పేరిట తెలంగాణ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని వినతి పత్రం అందించారు.ఈ పుస్తకావిష్కరణలో రవాణా, బీసీ అభివృద్ధి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, తిరుపతి ఇతరులు పాల్గొన్నారు.

# రామగిరి మండలంలో 37,281 ఓట్లు

## -స్త్రీలు 18,568, పురుషులు 18,712 ఓట్లు, ఇతరులు ఒక్కరు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 2వ గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు-2024 లో భాగంగా ఓటర్ లిస్ట్ ఫైనల్ పబ్లికేషన్ ను శుక్రవారం ఎంపీడీఓ బద్రి.శైలజా రాణి పబ్లికేషన్ చేసారు. 17 గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు, రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు కూడా పబ్లిష్ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఆదివారంపేటలో పురుషులు 619 ఓటర్లు, స్త్రీలు 631, మొత్తం 1250 ఓట్లు, బేగంపేట పురుషులు 1529, స్త్రీలు 1592, మొత్తం 3121, బుధవారంపేటలో పురుషులు 622, స్త్రీలు 603, మొత్తం 1225, చందనపూర్ లో పురుషులు 491, స్త్రీలు496, మొత్తం 987 ఓట్లు, జల్లారం లో పురుషులు 726, స్త్రీలు




798, మొత్తం 1524, కల్వచర్లలో పురుషులు 2198, స్త్రీలు 2237,మొత్తం 4435, లద్నాపూర్ లో పురుషులు 964, స్త్రీలు 984, మొత్తం 1948, లొంక కేసారంలో పురుషులు 237,స్త్రీలు 240,మొత్తం 477, ముస్త్యాలలో పురుషులు 603 స్త్రీలు 627,మొత్తం1230,నాగేపల్లి పురుషులు 1025, స్త్రీలు 1016, మొత్తం 2041 ఓట్లు, నవాబుపేటలో పురుషులు 404, స్త్రీలు 402, ఇతరులు ఒక్కరు,మొత్తం 807, పన్నూర్ లో పురుషులు 2807, స్త్రీలు 2591, మొత్తం 5398 ఓటర్లు, పెద్దంపేట లో పురుషులు 1159, స్త్రీలు 1089, మొత్తం 2248 ఓట్లు, రాజాపూర్ లో పురుషులు 456,స్త్రీలు 509, మొత్తం 965, రత్నాపూర్ లో 1529 పురుషులు, 1533 స్త్రీలు, మొత్తం 3062, సుందిల్లలో పురుషులు 1452, స్త్రీలు 1467, మొత్తం 2919, వెంకట్రావు పల్లి లో పురుషులు 1891, స్త్రీలు 1753, మొత్తం 3644 ఓట్లు లిస్ట్ లో ఉన్నాయి. రామగిరి మండలంలో పురుషులు 18,712 ఓట్లు, స్త్రీలు 18,568 ఓట్లు, ఇతరుల 1 ఓటు తో కలుపుకొని మొత్తం 37,281 ఓట్లు ఉన్నాయి. పబ్లికేషన్ కార్యక్రమంలో ఎంపీఓ దేవరకొండ ఉమేష్, ఉపాధి ఏపీఓ రాసకొండ లక్ష్మన్,ఎండీ షరీఫ్, అంకతి సందీప్, కొండ సత్యం,బోడ. వెంకటేష్,నూతన పాల్గొన్నారు.

# సన్మానం

**సూర్య గన్నేరువరం**

కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా



ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు బుర్ర మల్లేష్ గౌడ్‌కి యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానం చేసినారు.ఈ కార్యక్రమంలో మాజీ కో ఆపరేట్ బ్యాంక్ చైర్మన్ అల్వాల కోటి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్, దుడ్డు మల్లేశం, బూర వెంకటేశ్వర్, విజేందర్, కుమార్, బొడ్డు బాలయ్య, తెల్ల భాస్కర్, ప్రదీప్, ప్రతాపరెడ్డి,సంతోష్ రెడ్డి, తిరుపతి, మైపాల్ రెడ్డి, కిరణ్ రెడ్డిలు పాల్గొన్నారు.

# విద్యార్థినీలు మంచి ఫలితాలు సాధించాలి

**సూర్య - సుల్తానాబాద్**



రాబోయే పరీక్షలలో విద్యార్థినిలు మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం మండలంలోని భూపతి పూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల అడాప్షన్ ప్రోగ్రాం లో భాగంగా ప్రీతి పల్లెపాటి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రఘు వంశీ మెషిన్స్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్, తెలంగాణ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్, ప్రాజెక్టు మేనేజర్ మెర్సీ మేరి ఆధ్వర్యంలో కేజీబీవీలో రూ.7 లక్షలతో నూతనంగా నిర్మించిన 10 అదనపు టాయిలెట్లను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కేజీబీవీలలో ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటూ బాలికలు చదువులో రాణించాలని. బాలికలకు అవసరమైన ఇతర సదుపాయాల కల్పనకు కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు కేజీబీవీలో ప్రతి విద్యార్థిని పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు ఎప్పటికప్పుడు అవసరమైన వసతులు కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రీతి పల్లెపాటి,తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్, ప్రాజెక్టు మేనేజర్ మెర్సి మేరీ, నిర్మాన్ ఆర్గనైజేషన్ సీనియర్ మేనేజర్ మహేష్ కుమార్, జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ కవిత, స్పెషల్ ఆఫీసర్ స్వప్న , నల్ల ఫౌండేషన్ చైర్మన్ నల్ల మనోహర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**సూర్య శంకరపట్నం**



మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన సీఎం సహాయ నిధి నుంచి రూ.60,000వేలు మంజూరయ్యాయి. మంజూరైన చెక్కును శనివారం నాడు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొప్పగోని బసవయ్య గౌడ్ చెక్కును ముత్తజు మురళి లబ్ధిదారునికి తన గృహమునందు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తాటికొండ సదానంద చారి, సింగిల్ విండో మాజీ చైర్మన్ కల్వ పాపిరెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ కుమార్ స్వామి, కాటం సంపత్ రెడ్డి,పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కాటం సమ్మిరెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, వంగల నారాయణరెడ్డి, రవీందర్ రెడ్డి, బూత్ నెంబర్ గండికోట రవి, గ్రామస్తులు తిరుపతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఆడుకునే స్థలంలో పారిశుద్ధ్యం లైటింగ్ ఏర్పాట్లు చేయండి

## - అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే సత్యనారాయణ

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలోని మానకొండూర్ నియోజకవర్గ ప్రజాభవన్ కార్యాలయంలో బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై అన్ని మండలాల ఎమ్మార్వో,ఎంపీడీవో,ఎంపీవోలతో మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వైభవంగా జరుపుకునే బతుకమ్మ, దసరా పండుగ దగ్గర్లో ఉంది గ్రామాల్లో ప్రస్తుతం ప్రజా ప్రతినిధులు లేనందున మీరే పూర్తి బాధ్యతలు తీసుకొని గ్రామాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలో మహిళలు బతుకమ్మ ఆడుకునే స్థలంలో పారిశుద్ధ్యం అలాగే లైటింగ్ ఏర్పాట్లు చేయాలని గ్రామంలో కూడా వీధులన్నీ క్లీన్ చేసి వీధి దీపాలు కూడా ఏర్పాట్లు చేయాలని ప్రజలకు ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదంలో యువకుడు ఆత్మహత్యాయత్నం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన చెప్పాల వినోద్ తన సొంత భూమిలో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాడు. అయితే ఆ భూమి తమకు చెందినదని ఓ మహిళ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా శనివారం కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వినోద్ ను స్టేషన్ కు పిలిపించి నీపై కేసు నమోదు చేస్తానని బెదిరించడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో కరీంనగర్‌కు తరలించారు. అయితే తనపై కేసు పెడతానని బెదిరించడంతోనే పురుగుల మందు తాగినట్లు వినోద్ తెలిపారు. ఈ విషయంపై ఎస్సై వెంకటేశ్ ను వివరణ కోరగా తాను వినోద్ పై కేసు పెడతానని బెదిరించలేదని, నలుగురిలో మాట్లాడుకుని సమస్య పరిష్కరించుకోవాలని చూపించానే తప్ప ఏమి అనలేదని వివరించారు.